
# కాకతాళీయం

రావిపల్లి నారాయణరావు



సుమారు ఐదు గంటలకు రావలసిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ గంటన్నర లేటుతో ఖమ్మం చేరుకుంది. అంతవరకు ఇంటర్వ్యూకి వెళుతున్నానన్న ఆనందంతో ఉరకలు వేసిన నా మనసు తీరా రైలు వచ్చాక వెళ్ళాలా, వద్దా అన్న మీమాంసలో పడ్డాను. రైలు రైట్ టైముకు వస్తుందన్న ధీమాతో ఒంటరిగా హైదరాబాద్ ప్రయాణం కట్టాను. "హైదరాబాద్ వెళ్లేసరికి చాలా పొద్దుపోతుంది, రోజులు బాగాలేవు?" అని అంకుల్ వార్నింగిచ్చినా – 'హైదరాబాద్ నాకేం కొత్త కాదులే బాబాయ్, రైలు దిగగానే బొలారం లోకల్ ఎక్కి కూర్చుంటే పదినిముషాల్లో మల్కాజ్‌గిరి చేరుకోవచ్చు?' – అని మొండికెత్తి బయల్దేరాను. మర్నాడే ఇంటర్వ్యూ... లేకపోతే నేను కూడా అంత తొందరపడే దాన్ని కాదు.

గార్డు విజిల్ వినిపించింది. ఆలోచించి కాలయాపన చేస్తే యిక లాభంలేదని బండి ఎక్కి కూర్చున్నాను. ధైర్యంగా బయల్దేరాను కాని సింహంలా గర్జించి కృష్ణా ఎక్స్‌ప్రెస్ ఖమ్మం స్టేషన్ వదలగానే నా గుండెలు దడదడా కొట్టుకోసాగాయి. స్టేషన్ ప్లాటుఫారం రైలు విడిచి పెట్టిందో లేదో బండిలో లైట్లు వెలిగాయి. కిటికీ నుండి బయటకు తొంగి చూసాను. ఆకాశంలో చీకట్లు కమ్ముకున్నాయి. ఇదే లేటుతో బండి హైదరాబాద్ వెళితే టైం పదిన్నరదాటుతుంది. ఆఖరి లోకలైనా అందుతుందో లేదో?!

రోటిలో తల దూర్చి రోకటి పోటుకు భయపడ్డమెందేనికి? గుండె రాయి చేసుకుని, హేండ్‌బ్యాగ్ తెరిచి చూసాను. ఇంటర్వ్యూకు హాజరు కమ్మని పంపిన కాల్ మెమో, కావలసిన సర్టిఫికేట్లు పెట్టుకున్నానో లేదోనని. అన్నీ సరిగ్గా ఉన్నాయని కన్‌ఫర్మ్ చేసుకున్నాక మనస్సు కుదుటపడింది.

బండి వేగాన్ని పుంజుకుంది. పెట్టెలో కదలక మెదలక కూర్చున్న నేను నాలుగు వైపుల దృష్టిని ఒకసారి పోనిచ్చాను. రకరకాల మనుషులు, ఎవరి బాధలు వారివి. బాధల్లో ఉన్నవారు బండి ఎప్పుడు తమ గమ్యస్థానం చేరుతుందా, ఇంటికి ఎప్పుడు చేరుకుంటామా అని మీనమేషాలు లెక్క పెడుతూ కూర్చుంటే, బాధాబందీ లేనివాళ్ళు బండల్ని బద్దలు కొట్టినట్టు ప్రపంచ రాజకీయాల్ని ఒక్కసారిగా ఏకరువు పెడుతున్నారు.

నా ఎదుట బెంచీలో కిటికీ ప్రక్కన కూర్చున్న వ్యక్తి మాత్రం ఏ సంభాషణలోను జోక్యం కలుగజేసుకోకుండా మౌనంగా కూర్చున్నాడు. కాని అతనెందుకో నావైపే చూస్తున్నట్టు కనిపించాడు. అతన్ని నే నెక్కడైనా చూశానా? అతనే ఎక్కడైనా నన్ను చూశాడా?!... ఏమో గుర్తుకు రావటంలేదు. అతను అంతగా చదువుకున్నట్టులేదు, కాకీ దుస్తులు వేసుకున్నాడు. నల్లటి విగ్రహం అయినా బలిష్టంగా ఉన్నాడు. తలకి నూనె రాసి, గెడ్డానికి బ్లేడ్ స్పర్శ తగిలి చాలా కాలం అయి ఉంటుంది. దూరానికి క్రైమ్ చిత్రాల్లోని విలన్‌లా కనిపిస్తాడు.

వరంగల్‌లో రైలు ఆగి మళ్ళీ వేగాన్ని పుంజుకుంది. చివరి వరకు అలాగే పరుగిడితే హైదరాబాద్‌లో ఆఖరి లోకల్ తప్పక దొరుకుతుందన్న ధైర్యం కలిగింది.

మనిషి చాలా విచిత్రమైన మనిషి. ఏదైనా తనకు అనుకూలంగా ఉంటుందని ఆశిస్తాడు. ఆసుపత్రిలో చేరిన ప్రతి రోగికి ప్రాణాలతో తిరిగి బయట పడతానన్న ఆశ ఉన్నట్టే, పరీక్ష రాసిన విద్యార్థులంతా పరీక్ష పాసవుతామన్న విశ్వాసంతో ఫలితాలకోసం ఎదురు చూస్తారు. ఆఖరి లోకల్ దొరుకుతుందన్న నా ఆశ కూడా అలాగే ఉంది!

హేండ్ బ్యాగ్‌లోని జెనరల్ నాలెడ్జి బుక్ తీసి చదువుదామని కూర్చున్నాను. పేజీలు తిరగవేస్తూ ఎదుట బెంచీలో కూర్చున్న కాకీ దుస్తుల వ్యక్తిని చూసాను. అంతవరకు నావైపు చూస్తున్నవాడు మొహం పక్కకు తిప్పేసుకున్నాడు. ఇతను ఎవరు? ఎక్కడ నుండి వస్తున్నాడు? ఒంటరిగా బండి

దిక్కడం చూపి నా వెంట బడ్డాడా? సముద్రంలోని కెరటాల్లా అంతులేని ఆలోచనలు.

మనిషి మనసుకు హద్దంటూ లేదు. చిటికెలో అది సప్త సముద్రాలు దాటేస్తుంది. ముల్లోకాల్ని చుట్టి వస్తుంది. తనకు నచ్చిన వ్యక్తి ఎదుట కూర్చుని తన వైపు ఒకసారి చూస్తే చాలు, తన అందానికి ఆ వ్యక్తి చలించిపోయి వుంటాడని విర్రవీగి పోతుంది. తనకు నచ్చని వ్యక్తి అలాగే చూసాడో- రౌడీ వెధవ, ఎలా చూస్తున్నాడో చూడు- అని మనస్సులో తిట్టుకుంటుంది.

ఆ కాకీ దుస్తుల వ్యక్తి నేను బండి ఎక్కకముందే పెట్టెలో కూర్చుని ఉన్నాడనుకుంటాను. పైగా అతను ఎందుకు చూస్తున్నాడో! దురుద్దేశంతో నేనని మనం ఎందుకు ఊహించాలి?! ధైర్యం నాలో ప్రవేశించేక మనస్సు పుస్తకం మీద లగ్నం అయింది. అయిదు నిముషాలు అలా చదివానో లేదో ప్రక్క 'బే'లో రాజకీయాలు మాట్లాడుకుంటున్న ఆరుగురు భళ్ళున నవ్వారు. మళ్ళీ వాదనలో పడ్డారు. నా చదువు సాగలేదు. పుస్తకం మూసి హేండ్ బ్యాగ్‌లో పెట్టాను.

పట్టాలమీద రైలు చకచకా పోతున్నట్టే మనస్సులో ఒకటి వెంబడి మరొకటి- సమాధానం దొరకని ప్రశ్నలు.

విన్నాళ్ళిలా ఇంటర్వ్యూలకు వెళ్ళాలి? ఉద్యోగం దొరికేదెప్పుడు?-ఈ ప్రశ్న హైదరాబాద్‌లోని బావగారు చాలాసార్లు వేశారు- 'పోస్టుగ్రాడ్యుయేట్‌వి. పైగా డిస్టింక్షన్‌లో పాసయ్యావు, నీకే ఉద్యోగం దొరకలేదంటే నాకే చిన్నతనంగా ఉంది మరదలా!' అంటూ.

ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ చేరేసరికి పావు తక్కువ పదకొండు అయింది టైము. బొలారం ఆఖరి లోకల్ వెళ్ళిపోయి వుంటుందన్న భయంతో బండి దిగాను.

''బొలారం లోకల్ కొద్ది నిముషాల్లో నాల్గవ నెంబరు ప్లాటుఫారం నుండి బయల్దేరును''- అన్న అనౌన్సుమెంటు విన్న తర్వాత పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్టయింది. ఓవర్ బ్రిడ్జి దాటుకుని వెళ్ళి నాల్గో నెంబరు ప్లాటుఫారంలో ఉన్న లోకల్ ఎక్కి కూర్చున్నాను. బండి అంతా చాలా ఖాళీగా ఉంది. నేను ఎక్కి కూర్చున్న పెట్టెలో ఇద్దరు ముగ్గురు ప్యాసింజర్లకన్నా ఎక్కువ లేరు. కూర్చున్న కొద్ది నిముషాలకు

## కాకతాళీయం

ఒక్కొక్కరి ముఖంలోకి పరిశీలనగా చూడగా ఖమ్మం నుండి నాతోపాటు కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన కాకీ దుస్తులవాడు ఆ పెట్టెలోనే కనిపించాడు.

ఆ పెట్టె దిగి మరో పెట్టె ఎక్కాలనుకునే సమయంలో లోకల్ కదిలింది.

ఈ కాకీ దుస్తుల వ్యక్తి ఎవరు? ఎన్నెందుకిలా వెంబడిస్తున్నాడు?? నేను ఒంటరిగా బయల్దేరుతున్నానన్న విషయం ఖమ్మంలోనే ఇతను గ్రహించాడా???

తైల సంస్కారంలేని జుత్తు- మాసిన గెడ్డం- కాకీ దుస్తులు- ఇతను ఏదో దురుద్దేశంతోనే నా వెంటపడి వుండాలి, లేకపోతే ఆరు పెట్టెలున్న ఈ లోకల్ ట్రైన్లో సరిగ్గా నేనెక్కిన పెట్టెలోనే తను ఎందుకుంటాడు? ఏమిటో ఇదంతా మిస్టరీలాగుంది. నాదగ్గరేముందని నన్ను వెంబడిస్తున్నాడు? హేండు బ్యాగ్‌లో కాల్ మెమో, సర్టిఫికేట్లు తప్ప తిరిగి వెళ్ళడానికి రైలు చార్జీలు కూడా లేవు. అక్కయ్య దగ్గర తీసుకొని వెళ్ళాలి. మెడలో కనీసం రోల్డుగోల్డు హారం కూడా లేదు. తల్లిదండ్రీలేని బిడ్డను హైద్రాబాద్‌లో ఉన్న అక్క - ఖమ్మంలో ఉన్న పిన్ని - ఆదరాభిమానాలతో నేను జీవిస్తున్నాను. రేపు ఇంటర్వ్యూలో సెలక్టయితే చిక్కడపల్లి వెళ్ళి వెంకటేశ్వర స్వామికి రెండు కొబ్బరి కాయలు కొడతానని మొక్కుకున్నాను.

నా బాధలతో నేను చస్తూంటే వీడెవడో నా వెంట పడతాడేమిటి? - ''బ్రదర్ నా దగ్గరేమిలేదు. నీకు ఆశాభంగం కలిగించటం నాకు యిష్టం లేదు, అందుకే ముందుగా చెబుతున్నాను'' అని చెప్పాలనుకున్నాను. కాని నోట మాట రాలేదు. భయంతో శరీరం ముడుచుకు పోయింది. ధైర్యంగా ఉన్నదానికి మల్లే హేండ్ బ్యాగ్‌లోని జనరల్ నాలెడ్జి పుస్తకం తీసి పేజీలు తిరగేస్తు కూర్చున్నాను. లాలాగూడ స్టేషన్లో ఇద్దరు దిగిపోయారు. ఇక ఆ పెట్టెలో మిగిలింది ఆ కాకీ దుస్తుల వ్యక్తి, నేను. ఆ నిశరాత్రిలో రైలు పెట్టెలోని విద్యుద్దీపాలు వెలుతుర్లో ముక్కుమొహంతెలియని ఒకవ్యక్తి సమక్షంలో పుస్తకంలోని ఎన్ని పేజీలు తిరగేసినా తలకెక్కేది సున్న. మూడో వ్యక్తి ఆ పెట్టెలో లేకపోవడంతో నా గుండె దడ


కలం స్నేహం

వివిధ దేశములలోని స్త్రీ, పురుషులతో కలం స్నేహం చేయాలని ఉత్సాహమున్నవారు వివరముల కొరకు 35 పైసల పోస్టల్ కవరు పంపండి.

స్టార్ ఇంటర్‌నేషనల్,
హైదరాబాద్-500 660.

హస్తప్రయోగము - నపుంసకత్వము

సెక్సు హాస్పిటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రదించండి!

డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియం రోడ్, విజయవాడ-2 (A.P)

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

Phone No. 63753

బ్రాంచి : Dr. A. V. Ramana
(Sex Specialist)
కోటగుమ్మమ్, గోదావరి స్టేషన్ దగ్గర
అజంతాహోటల్ ఎదుట, రాజమండ్రి.

ప్రతి బుధవారం
ఆంధ్రపత్రిక దినపత్రికలో

"విపణి వీధి"

ప్రకటనల కాలమ్‌లో మీ వ్యాపార ప్రకటనలివ్వండి. కాలమ్ సెం.మీ. రు. 5 మాత్రమే.

వివరాలకు :
అడ్వర్టయిజుమెంటు మానేజరు,
ఆంధ్రపత్రిక, విజయవాడ-3.

పొచ్చయింది. ఎప్పుడో విన్న కథలు మస్తిష్కంలో ప చా రు చేయసాగాయి ... సికింద్రాబాద్ స్టేషన్ దాటగానే లేడీ పాసింజర్ల మెడలోని నెక్ లెస్, యియర్ రింగులు తెంపుకుని పరుగెత్తే రైలు నుండి క్రిందకు దుమికి పారిపోయే దుండగులు — ఒక్కొక్కప్పుడు శరీరం మీద వస్త్రువులేవి కనబడకపోతే వారి శరీరావయవాలతో కామదాహాన్ని తీర్చుకునే కిరాతకులు— ఆ మధ్య రమీజాబి, షకీలా మొదలైన కథలు ఎన్ని వినలేదు ! !— తలచుకుంటే వొళ్ళు జలదరిస్తోంది. గాలికి క్రిందకు జారే పమిట సర్దుకు కూర్చున్నాను అతను నా దిక్కే చూస్తున్నాడా ? ఏమో! నేను అతని వైపు చూడలేదు. పుస్తకంలో మొహం దూర్చేసాను—'చీకట్లో పడుకోడం భయమైతే తల మీదవరకు ముసుగేసి దుప్పటి కప్పుకు పడుకో' అని చిన్నప్పుడు అమ్మ చెప్పే మాటలుగుర్తుకు తెచ్చుకుంటూ.

లోకల్ లాలాగూడ విడిచి రెండు నిముషాలైంది ఇంకా రెండు నిముషాలు కళ్ళు మూసుకుంటే మల్కాజ్ గిరి చేరుకోవచ్చు. హేండ్ బ్యాగ్ లో పుస్తకం పెట్టి కూర్చున్నా.

అతను లేచి నిలబడ్డాడు. నేను మల్కాజ్ గిరిలో దిగుతానని తెలుసుకున్నాడేమో, నా వైపే వస్తున్నాడు శరీరం చెమట్లు పోసింది. శరీరం నిండా పమిట కప్పేసుకున్నాను. చేతికి హేండ్ బ్యాగ్ తగిలించేసాను. బండి మల్కాజ్ గిరి 'ఎ' కేబిన్ దాటింది. నేను లేచి ద్వారం దగ్గర నిలబడ్డాను. అతను కిటికీ దగ్గర నిలబడి అటు యిటు చూస్తున్నాడు — తన తోటి దుండగులను ఎవరినైనా స్టేషన్లో వెయిట్ చేయమని చెప్పాడేమో ! — అమావాశ్య, అర్ధరాత్రి ... ఊరవతల ఓ కొండ గుహలో నలుగురు దుండగులు పదహారేళ్ళ ఒక అబలను బలవంతంగా — డిటెక్టివ్ నవలలోని ఒక వాక్యం గుర్తుకొచ్చింది. 'హే భగవాన్' అనుకుంటూ కళ్ళు మూసుకున్నాను ఒక క్షణం. మల్కాజ్ గిరిలో బండి ఆగింది. అటు ఇటు చూడకుండా ఛంగున పెట్టె నుండి క్రిందకు దుముకేసి పెద్ద పెద్ద అంగలేసుకుంటూ గౌతమ్ నగర్ లో ఉంటూన్న మా అక్కయ్యగారింటికి దారి తీసాను. అయిదునిముషాల్లో ఇంటికి చేరుకున్నాను. అంత రాత్రివేళ ఒంటరిగా వచ్చినందుకు అక్కయ్య చివాట్లు పెట్టింది. "ఏం మరదలా, తెల్లారితే ఇంటర్వ్యూ అంటే ఈ రాత్రి బండిలోనే రావాలా ? ఒకటి రెండు రోజులు ముందుగా వస్తే నీ సొమ్మేమి పోయిందట!" బావగారు నవ్వుతూ అడిగారు.

"దాని సొమ్మేలా పోతుందండీ! మీసొమ్మే తరిగిపోతుందేమోనన్న భయంతో మా చెల్లి ముందుగా రాలేదు." అక్క సమాధానానికి అంతా నవ్వుకున్నాం

* * *

భోజనం చేసి నిద్ర పోటానికి చాలాసేపు ప్రయత్నించాను. కాని ఒకంతట నిద్రరాలేదు. తెల్లారితే ఇంటర్వ్యూ- ఏమౌతుందో— ఎంతమంది వస్తారో? ఈ ఉద్యోగమైనా దొరుకుతుందో లేదో?? ఎన్నాళ్ళిలా ఒకరి మీద ఆధారపడి జీవించాలి???— వయసొచ్చిన పిల్లల్ని పెంచడానికి కన్న తల్లిదండ్రులకే కష్టమనిపించే ఈ రోజుల్లో నా లాంటి అనాధను అక్క, పినతల్లి ఎన్నాళ్ళని ఆదుకుంటారు? అలా ఆలోచిస్తూ అటు యిటు కొంతసేపు దొర్లాను. ఎప్పుడు నిద్రాదేవత వొడిలోకి వాలిపోయానో నాకే తెలీదు.

"తొమ్మిదిన్నరకే ఇంటర్వ్యూ ఉందన్నావ్, ఎనిమిది గంటల లోకల్ కు వెళ్ళవా ఏమిటి?" అక్క తొందర చేసేవరకు నేను నిద్రనుండి బయటపడలేదు.

పక్కమీద నుండి లేస్తూ గోడగడియారం వైపు చూశాను. టైము ఏడయింది. తొందరగా కాలకృత్యాల్ని ముగించి బట్టలు వేసుకునేసరికి పావుతక్కువ ఎనిమిది అక్క చేసిన టిఫిన్ పూర్తిచేసి స్టేషన్ వైపు పరుగెత్తాను. మల్కాజగిరి స్టేషన్ చేరానో లేదో కాకీ దుస్తులు వేసుకున్న వ్యక్తి ప్రత్యక్షమయాడు. నేను ముందుకు దూసుకుపోతుంటే— 'ఏవండీ, ఏవండీ' అంటూ అతను నా వెనక పరుగెత్తసాగేడు. నా కాళ్ళకు సడన్ బ్రేక్ పడింది. వెనక్కి తిరిగి చూసాను.

"రాత్రి ట్రైన్ లో ఏవో కాగితాలు దొరికాయి. మీవే అయి ఉండొచ్చు" అన్నాడతను నెమ్మదిగా.

"ఆఁ, నా కాగితాలేమిటి?-" హేండ్ బ్యాగ్ తెరిచి చూసాను. గుండె ఆగినంత పనైంది. ఇంటర్వ్యూ కాల్ మెమో సర్టిఫికేట్ ఒకటి దానిలో కనబడలేదు.

"మీరు దిగిన వెంటనే రైలు కదిలింది. మీరు కూర్చున్న బెంచీక్రింద గాలికి ఎగురు

ఇతివృత్తంలో వైవిధ్యం -
సామాజిక అవగాహన
సజీవమైన పాత్రపోషణ
-ధారాప్రవాహంగా
సాగిపోయే శైలి.
ఆనందాన్నిస్తూ-ఆలోచింపజేసే
డా॥ సి. ఆనందారామం
రచనలు
ఇంద్రసింహాసనం రూ.13/-
పదివేల గోపికలు-ఒకరాధిక రూ.15/-
ఈనాటి శకుంతల రూ.15/-
వెలుగుబాట రూ.10/-
కలనుండి ఇలకు రూ.12/-
కాకి బంగారం
పుస్తకం ఖరీదు M.O. ద్వారా
ముందుగా పంపినవారికి పోస్టు ఖర్చులు
మాత్రమే వి.పి.పి ద్వారా పంపబడును
DOLPHIN PUBLICITY
ఫోన్: 62222, ఏలూరురోడ్డు, విజయవాడ-2

**ఆంధ్రపత్రిక**

దినపత్రిక చదవండి.

- సాహిత్య సేవకు
- సాహిత్య స్థాయికి
- తాజా వార్తలకు
- కొత్త శీర్షికలకు


చదవండి!



సంతానము
గర్భాశయ వ్యాధులు
సుఖ ప్రసవము
సెక్స్ ఆంతరంగిక
సమస్యలు
మొలలు, చర్మవ్యాధులకు
అనుభవ చికిత్స.
పోస్ట్ ద్వారా చికిత్స కలదు.

**సరోజ నర్సింగ్ హోమ్**

డా. ఎస్. సరోజినీదేవి - డా. వి. మధు
(సెక్స్ స్పెషలిస్ట్స్)
హెచ్.ఓ. శ్రీనివాసమహల్, గణపతిరావురోడ్, విజయవాడ-2
బ్రాంచి: కినాటనగర్, శీలంవారి వీధి, గుంటూరు





# కాకతాళీయం

తున్నాయి ఈ కాగితాలు. మీవై ఉంటుందని తలచి వివరాలు చదివాను– 'మిస్. కమల, కేరాఫ్ కే. జీ. రావ్, ఖమ్మం' అని వుంది. ఇంటర్వ్యూ తేదీ చూసి కదులుతున్న రైలు నుండి క్రిందకు గెంతాను, కాగితాలు వెంటనే మీకు అందించాలన్న ఉద్దేశంతో. కాని ఆ చీకట్లో మీరు కనబడలేదు. ఇంటర్వ్యూకి ఈ రోజు వెళ్ళవలసి ఉంది కదా. ఎంత బాధ పడిపోతారోనని నాలుగు వీధులు తిరిగాను. మీ ఆచూకీ తెలుసుకోలేక పోయాను. అందుకే యిక్కడే కాసుకు కూర్చున్నా" అతను కాగితాలు అందించాడు.

అతన్ని చూస్తూ, కొన్ని క్షణాలు స్థాణువై పోయాను. మనస్సు ఆనందంతో తేలిపోయింది. కాని ఏ విధంగా నేను అతనికి కృతజ్ఞత తెలుపుకోను? ఈ మనిషిని గురించేనా నేను గడచిన రాత్రి లోకల్ ట్రైన్లో రకరకాలుగా ఊహించుకున్నాను. ఏదో దురుద్దేశంతో నా వెంటపడి ఉంటాడని భావించాను. నేను ఎంత మూర్ఖురాలను?

నేను మొహం పైకెత్తి చూసేసరికి అతను చాలా దూరం వెళ్ళిపోయాడు. పరుగెత్తి వెళ్ళి కలుసుకోటానికి కూడా అవకాశం లేదు. సికింద్రాబాద్ వైపు వెళ్ళే లోకల్ ట్రైన్ కదలటానికి సిద్ధంగా ఉంది. కృతజ్ఞతా పూర్వకంగా అతనివైపు చూస్తూ రైలు ఎక్కాను.

* * *

కాలచక్రంలో ఒక సంవత్సరం గడిచి పోయింది.

మా కంపెనీకి ఒక నమ్మకమైన వాచ్‌మెన్ కావల్సి వస్తే స్థానిక పేపర్సన్నింటిలోను అడ్వర్‌టైజ్ చేసాం. కొన్ని వందల అప్లికేషన్సు వచ్చాయి. సెలెక్షన్ బోర్డులో ఆ కంపెనీ పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నన్ను ఛైర్మన్‌గా వేయటం, ఇంటర్వ్యూ నాడు ఆ ఉద్యోగానికి సంవత్సరం క్రిందట ఖమ్మం నుండి వస్తుండగా ట్రైన్లో కలిసిన కాకీదుస్తుల వ్యక్తి ఒక అభ్యర్థిగా నా ఎదుట నిలబడటం కాకతాళీయంగా జరిగింది.

మాకు అభ్యర్థి విద్యార్హతతో పనిలేదు. మనిషి యొక్క నమ్మకం మాకు కావలసింది.

ఆ వ్యక్తిని ఉద్దేశించి అడిగాను– 'నీ పేరు?'

> **"విలువ"**
>
> –"పదిమంది
> కొలిస్తేనే దేవుడు ...
> నలుగురు
> నడిస్తేనే బాట...
> పగలు, రేయి
> కలిస్తేనే రోజు ...
> వర్తమానం
> గడిస్తేనే భవిష్యత్తు..."
>
> – అవనిగడ్డ సూర్యప్రకాష్

'ఆంజనేయులు.' చెప్పాడతను.

'నివాసం?'

'మల్కాజ్‌గిరి.'

'చదువు?'

'ఎస్. ఎస్. సి వరకు చదివాను.'

ఇంకా ఏమి ప్రశ్నించదలచుకోలేదు. రేపే వచ్చి డ్యూటీలో చేరవచ్చు- అని చెప్పాను.

రెండు చేతులు జోడించి 'నమస్కారం' అంటూ బయటకు వెళ్ళాడు.

పదిరోజుల తర్వాత లంచ్ టైములో టిఫిన్ పూర్తి చేసి కంపెనీ టిఫిన్ షెడ్ల ప్రక్కనుండి ఎమ్. డి చేంబర్సు వైపు వెళ్తుంటే వర్కర్ల మాటలు కొన్ని నా చెవిలో పడ్డాయి. వెనక్కు తిరిగి చూసాను. ఆంజనేయులు చెప్పుకుపోతున్నాడు – అతను నా రాకను గమనించలేదు.

'మన పర్సనల్ ఆఫీసర్ కమలమ్మగారు సంవత్సరం క్రిందట ఖమ్మం నుండి వస్తున్నారు. ఇద్దరు రౌడీ వెధవలు ఆమెను ఎట్లాగైనా దారి తప్పించి పట్టుకుపోవాలని ప్లాను వేసారు. నేను వారి ఆటలు సాగనివ్వ లేదు. ఆమె మా ప్రాంతంలోనే పెరిగింది, మా ఊళ్ళోనే చదివింది. ఆమెను ఎలాగైనా కాపాడాలని మల్కాజ్‌గిరి చేరేవరకు ఆమెనే అనుసరించాను. ఆ రౌడీ వెధవలు ఎక్కడ మాయమయ్యారో మళ్ళీ కనబడలేదు' టిఫిన్ తింటూ గలగలా నవ్వాడు ఆంజనేయులు.

ఆనాటి ఆంజనేయుడు లంకలో సీతా దేవిని కాపాడితే, ఈ ఆంజనేయులు ఆ నాటి ప్రయాణంలో నన్ను దుండగుల పశుత్వానికి బలికాకుండా రక్షించాడు. మనసులో మరొక సారి ఆంజనేయుల్ని అభినందించ కుండా ఉండలేకపోయాను.